నవంబర్ 21వ తేదీన 'థేమ్స్ పోలీసు కోర్టు' మేజిస్ట్రేటుకు రిప్పర్ ఒక ఉత్తరం రాశాడు—

"డియర్ బాస్!... ప్రస్తుతం నేను లండన్‌లో ఉండటం లేదు అందువల్ల మళ్ళీ నేను తిరిగొచ్చేదాక వృధాగా శ్రమ పడవద్దు. త్వరలోనే నేను తిరిగొస్తాను. నేను చేసిన చివరి హత్య చాలా జాలీగా ఉంది. ఆ పని సక్రమంగా పూర్తి చెయ్యటానికి నాకు కావలసినంత టైమ్ కూడ దొరికింది. ఈసారి నేను మరింత కసిగా హత్యలు చేస్తాను. హతుల చేతులు, తల నరికేస్తాను. ఇంకో హత్య చేసిన తరువాత నన్ను పట్టుకోటానికి ప్రయత్నించు. గుడ్‌బై. డియర్ బాస్!"

నీ

జాక్ ది రిప్పర్

కాని ఆశ్చర్యకరంగా, మూడు నెలలపాటు లండన్ నగరాన్ని ఊపేసిన హత్యలు నవంబర్ 9న జరిగిన హత్యతో చిత్రంగా ఆగి పోయ్యాయి. హంతకుడి ఐడెంటిటీ గురించి రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. పిచ్చిపట్టిన ఒక సర్జన్ ఈ హత్యలు చేసాడని కొంతమంది అన్నారు. మరికొందరు, మతి చలించిన ఒక పోలీసు పనిగా భావించారు. ఒక రచయిత— 'డా. స్టాన్లీ' అనే ప్రఖ్యాత సర్జన్ తనకొడుక్కు వేశ్యల వల్ల సుఖవ్యాధులు వచ్చినందుకు పగబట్టి ఈ హత్యలు చేసాడని రాశాడు. 'డేనియల్ ఫార్మన్' అనే వ్యక్తి 'మాంటేగ్ జాన్ డ్రూయిట్'ను 'రిప్పర్'గా పేర్కొన్నాడు. ఆక్స్‌ఫర్డులో గ్రాడ్యుయేట్ అయిన ఈ 'మాంటేగ్' మంచి క్రీడా కారుడు. బారిస్టర్ పరీక్షలో ఇతడు ఫెయిల యయ్యాడు. అతడి కజిన్ సర్జన్ కావటంతో, అతడు సర్జరీ చేస్తున్నప్పుడు గమనించి అందులోని మెళుకువలు తెలుసుకున్నాడు. ఈ విద్యనతడు వేశ్యలను హత్య చెయ్యటంలో ప్రదర్శించాడు.

అతడి కుటుంబ సభ్యులకు, పోలీసులకు 'డ్రూయిట్' భయంకర చర్యల పట్ల అనుమానం కలిగింది. తనకు మతిస్థిమితం లేదని గుర్తించగానే అతడు, ఆరవ హత్య జరిగిన నెలరోజులకు నీళ్ళలో దూకి ఆత్మ హత్య చేసుకున్నాడు. దాంతో హత్యలు పడన్‌గా నిలిచిపోయ్యాయి. ●

ప్రకాష్, ప్రసాద్‌లు క్లాస్‌మేట్స్. వారికి కోతలు కోయడం అలవాటు. వాళ్ళని ఫ్రెండ్స్ అందరూ— 'కోతల రాయుళ్ళు' అని నిక్‌నేమ్ పెట్టి ఆట పట్టిస్తుండేవాళ్ళు. ఒకసారి స్కూల్లో తెలుగు మాస్టారు అందరినీ పెద్దన్నగారి మనుచరిత్ర చదువుకొని రమ్మన్నారు. ప్రకాష్, ప్రసాద్‌లు చదవలేక పోయారు.



మరునాడు స్కూలుకు ఇద్దరూ వెళ్తూ మధ్యలో కలుసుకోవటం జరిగింది. ప్రకాశ్ అన్నాడు— "ఏరా ప్రసాద్ మనుచరిత్ర చదివావా?" దానికి ప్రసాద్— "చదివానురా. మరి నీవు చదివావా" అన్నాడు.

"నేను కూడ చదివానురా. చాలా బావుంది. హీరో బ్రేక్ డాన్స్ చేస్తున్నట్టు వర్ణన బావుంది" కోత కోశాడు ప్రశాష్.

"అవునురా. కానీ మధ్యలో విలన్ వచ్చి అల్లరి చేయటం ఏం బావోలేదు" అన్నాడు ప్రసాద్.

"హీరోయిన్, హీరోల ప్రేమసీను నాకు బాగా నచ్చిందిరా" అన్నాడు ప్రకాశ్.

"అవునూ, ఇంతకీ ఆ పుస్తకం ఎవరు రాస్తారు? నాకు జ్ఞాపకం లేదు" మళ్ళీ తనే అన్నాడు ప్రకాశ్.

"చిరంజీవి అనుకుంటాను" అన్నాడు ప్రసాద్.

వీళ్ళ ప్రక్కనుంచే పోతున్న ఓ పెద్ద మనిషికి వీళ్ళ మాటలు విని తల తిరిగినట్లయింది. సినిమాలు ఎందుకు సూపర్ హిట్టవుతున్నాయో, విద్యా విధానం ఎందుకు అట్టర్ ఫ్లాపవుతుందో— అప్పుడర్థమైందా పెద్ద మనిషికి.

— ఎస్. గంగాధర్

Edited Printed and Published by *D. BHEEM REDDY* for Kakatiya Publications, 5-8-55/A, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201181. Madras Office: 149, Hobibullah Road, Plot No: 7, T.Nagar, Madras-600 017, Phone:8252940, Printed at *M/s CARD BOX COMPANY*, Offset Printers, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201718.